విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శుక్రవారం 10 మే 2024 8 పేజీలు

నేడు గుంటూరులో 'కూటమి' బహిరంగ సభ

హాజరుకానున్న డి.రాజా, సీతారాం ఏచూరి

విశాలాంధ్ర-గుంటూరు : ఇండియా కూటమి బలపరచిన గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి విజయాన్ని కాంక్షిస్తూ గుంటూరు నగరంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు వామపక్ష పార్టీల ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు స్థానిక బ్రహ్మానంద రెడ్డి స్టేడియం నుంచి పాతబస్టాండ్ మీదుగా ర్యాలీ జరుగుతుందని, అనంతరం కొత్తపేటలోని సీపీఐ జిల్లా కార్యాలయం పక్కన ఉన్న విజయ టాకీస్ సినిహా హాల్ ప్రాంగణంలో బహిరంగ సభ జరుగుతుందని అక్కడ సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మిగతా 2 లో ...

కాయ్ రాజా కాయ్ !

- 13న పోలింగ్.. జూన్ 4న కౌంటింగ్
- జిల్లాలో ఎక్కువ స్థానాలు ఎవరి వస్తాయనే దానిపై పందేలు
- కృష్ణాజిల్లాలో అవనిగడ్డ, మచిలీపట్నం అభ్యర్థులపై లక్షల్లో బెట్టింగ్‌లు
- గెలుపే కాకుండా మెజార్టీలపైన పందాలు
- చేతులు మారనున్న లక్షలు

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈ నెల 13 న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ జరగనుంది. పోలింగ్‌కు తక్కువ సమయం ఉండటంతో అభ్యర్థులు గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజారాలను హోరెత్తిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో కృష్ణాజిల్లాలో ఎక్కువ స్థానాలు ఎవరికి వస్తాయి ? రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠం ఎవరూ కైవసం చేసుకుంటారు ? అవనిగడ్డ, మచిలీపట్నం స్థానాలపై మెజార్టీపై కొందరూ బెట్టింగ్‌లు కడుతున్నారు.

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఎక్కువగా వైసిపి, టిడిపి అభ్యర్థుల విషయంపై జోరుగా బెట్టింగ్‌లు కాస్తున్న తరుణంలో అవనిగడ్డలో జనసేన, వైసిపి అభ్యర్థుల ప్రచారం హోరా హోరిగా నువ్వా, నేనా అన్న రీతిలో ప్రచారం జరుగుతుండగా, వీరి ఇరువురిపై లక్షల్లో బెట్టింగ్‌లు నడుస్తున్నట్లు వినికిడి. కొందరు రాజకీయ నాయకుల అనుచరులు లక్షల్లో బెట్టింగ్‌లు కడుతున్నారు. ఈ విషయం మిగతా 2 లో ...

సీఆర్ నగర్‌లో 'జంగాల' విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-గుంటూరు : ఇండియా కూటమి బలపరిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక దాసరిపాలెంలోని చంద్ర రాజేశ్వరరావు(సీఆర్)నగర్‌లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను జంగాల అజయ్‌కుమార్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, జిల్లా నాయకులు మేడా హనుమంతరావు, నగర నాయకులు దేవానాయక్, రావుల అంజి బాబు, నూతలపాటి చిన్న, జైద్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలి

-విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: నిస్వార్థంతో పని చేసే వారికే ప్రజలు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ఇండియా కూటమి బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వన్‌టౌన్ లెనిన్ భవన్ వద్ద నుంచి మిగతా 2 లో ...

మేరుగ మృతికి సంతాపం

విశాలాంధ్ర- కంకిపాడు : సీపీఐ సీనియర్ నేత, ఈడుపుగల్లు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మేరుగు విజయకుమార్ (68) గురువారం ఉదయం చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. ఉద్యమ నేతగా, జర్నలిస్టుగా, కళాకారుడిగా పదిహేను సంవత్సరాలపైగా ప్రజా ప్రతినిధిగా విజయకుమార్ సేవలందించారు. 1956లో జన్మించిన విజయకుమార్ మిగతా 4 లో ...



మేరుగు విజయకుమార్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్

పల్లెవెలుగు బస్సులో ప్రయాణించిన పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

పోలింగ్ నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

-కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

వివరాలు 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

నేడు గుంటూరులో 'కూటమి' బహిరంగ సభ

సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు గఫూర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు తదితరులు ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ఇండియా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

దివిసీమలో భారీగా బెట్టింగ్‌లు

బయటకు రాకుండా బెట్టింగ్ దందా చాప కింద నీరులా సాగుతుంది. అవనిగడ్డలో గెలుపుతో పాటు మేజారిటీ పై కూడా పందాలు భారీగానే సాగుతున్నట్లు వినికిడి. ఉమ్మడి కృష్ణాజిల్లాలో మొత్తం 16 అసెంబ్లీ స్థానాలకు గానూ ఏ పార్టీ అభ్యర్థులు ఎక్కువగా గెలుస్తారు అనే దానిపై కూడా భారీగానే పందాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మూడు నియోజకవర్గాల్లోనే కొందరు పందాలు కడుతున్నారు. ఈ మూడు చోట్ల కూడా అభ్యర్థుల మధ్య హోరా హోరిగా పోటీ పడుతున్నారు. అభ్యర్థుల తరుపున కొందరు ఆ యా నియోజకవర్గాల్లో ప్రతి రోజు సర్వేలు కూడా చేస్తున్నారు. అభ్యర్థుల గెలిపే కాకుండా మేజారిటీపై కూడా బెట్టింగ్‌లు కడుతుండటంతో 10 వేల నుండి 5 లక్షల వరకు బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు సమాచారం. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎవరు పీటంపై కుర్చుంటారు అనే దానిపై కూడా భారీగానే బెట్టింగ్‌ల వ్యవహారం కొనసాగుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ అనంతరం బెట్టింగ్ దందా సాగుతూ ఉండేది. ఈ పర్యాయం పోలింగ్‌కి ముందే బెట్టింగ్‌లు భారీ స్థాయిలోనే కొనసాగుతున్నాయి. ఈ దందాల వ్యవహారం బయటకు రాకుండా రాజకీయ నేతలే జాగ్రత్తలు తీసుకుంటున్నారని వారి అనుచరులే బహిరంగంగా చెబుతున్నారు. ఈ బెట్టింగ్‌లు బ్యాంక్ లో జాయింట్ ఎకౌంట్ తెరిచి బ్యాంకులలో మధ్య వర్తుల ద్వారా బెట్టింగ్‌ల వ్యవహారం నడుస్తుంది. బెట్టింగ్ మాఫియాపై పోలీసులు డేగ కన్ను వేసి బెట్టింగ్ మాఫియాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

ప్రజలు పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలి

ఇంటింటికి కరపత్రాలు ఇచ్చి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రజలు అవకాశం కల్పిస్తే ఈ సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు, షేక్ రాజా హాస్పటల్‌ను వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని, ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ప్రత్యామ్నా రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ ప్రచారం బ్రాహ్మణ వీధి, మల్లికార్జునపేట, వాగు సెంటర్, శ్రీనివాస మహల్, సయ్యద్ అప్పలస్వామి కాలేజీ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెన్మెత్స దుర్గాభవాని, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బంకా ఝాన్సీలక్ష్మి, నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి, నాయకులు పి.రాణి, కొట్టు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్, సీపీఎం పార్టీలు బలపర్చిన పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ 35వ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, నగర నాయకులు కొడాలి ఆనందరావు, కొండపల్లి కృష్ణ, కొండేటి శ్రీనివాసరావు, పెయ్యల వెంకటేశ్వరరావు, గేరా దేవరాజు, పొలిమేర తాతారావు, కాళ్ల చిన్నప్ప, దుర్గమ్మ, లక్ష్మి, ఎలుకలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రతి ఒక్క ఓటు ఎంతో కీలకమైనది, ఎంతో విలువైనదని ఓటు హక్కు వినియోగంలో నిర్లక్ష్యం తగదని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో రాజ్యాంగం ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి హక్కు మాత్రమే కాదు, అది అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అన్నారు. కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామపంచాయతీ నందు ఎస్సీ కాలనీకి చెందిన గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరిస్తామని, ఎవరు కూడా ఓటు వేయమని తెలిపిన నేపథ్యంలో గురువారం నిడమర్రు గ్రామస్తులతో జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డి. కె.బాలాజీ తో కలిసి జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించి గ్రామస్తులతో మాట్లాడారు. ఎస్పీ అస్మీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా అధికారులను ఎన్నుకోవడం కోసం ప్రతి ఒక్క ఓటు చాలా ముఖ్యమైనది .ఒక్క ఓటు తేడాతో ఏర్పడిన ప్రభుత్వాలను గూర్చి తెలియజేస్తూ ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అల్లర్లకు, గొడవలకు తావు లేకుండా మీ యొక్క ఓటు హక్కు వినియోగించుకునేలా పూర్తి భద్రత కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

పల్లెవెలుగు బస్సులో ప్రయాణించిన పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

విశాలాంధ్ర-వినుకొండ : గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి శ్రీ శివశంకర్ లోతేటి ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ లో డ్రైవర్లు, కండ`క్టర్లు మరియు ఇతర సిబ్బందిలో స్వీప్ యాక్టివిటీ, ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అనంతరం సత్తెనపల్లి పల్లె వెలుగు బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో ముచ్చటించారు. ప్రయాణికులు సంతోషం వ్యక్తపరిచారు. ప్లకార్డులు ప్రదర్శించి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు.

పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సజావుగా, సక్రమంగా నిర్వహించుటకు సెక్టార్ అధికారులు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి గురువారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో సెక్టార్ అధికారులకు, ఏ ఎల్ ఎం టి లకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారులకు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు, సెక్టార్ అధికారులకు ఇప్పటికే రెండు మూడు దఫాలుగా శిక్షణ ఇచ్చామన్నారు. ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం గురించి, ఈవీఎం ఎర్రర్స్, రీప్లేస్మెంట్ ప్రోటోకాల్ గురించి క్షుణ్ణంగా అర్థం చేసుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ఈవీఎంలు మోరాయించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి మండలంలో ఏఎల్ఎంటిలను ఏర్పాటు చేస్తున్నట్లు, వీరు ప్రిసైడింగ్ అధికారులతో కలిసి సెక్టార్ అధికారులు ఒకే జట్టుగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పోల్ డే మేనేజ్మెంట్ సిస్టం గురించి ప్రత్యేక వెబ్ పేజ్ రూపొందించినట్లు, దీని ద్వారా పోలింగ్ కి సంబంధించి ప్రతి స్టెప్ ను అప్డేట్ చేయవలసి ఉంటుందన్నారు. వేసవికాలం కాబట్టి ఉదయం 10 గంటలలోపు, మధ్యాహ్నం నాలుగు గంటల తర్వాత ఎక్కువగా పోలింగ్ జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో విద్యుత్ సౌకర్యం, తగినంత లైటింగ్ ఉండేలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.పోలింగ్ ప్రణాళికా బద్దంగా పోలింగ్ జరుపుటకు కృషి చేయాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు మార్గదర్శకంగా ఉండి ఎన్నికలు సక్రమంగా సజావుగా నిర్వహించుటకు కృషి చేయాలని సెక్టార్ అధికారులకు సూచించారు. తొలుత డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో ఈవీఎంలు ఎంత ముఖ్యమో రిపోర్టింగ్ అంతకన్నా ముఖ్యం అన్నారు. ప్రతి ఫారం కరెక్ట్ సమాచారంతో నింపడంలో పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణ నోడల్ అధికారి మురళీ కిషోర్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి జడ్పీ సీఈవో ఆనందకుమార్, ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

ఎన్‌డిఎ కూటమి అంతం మాలల పతం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మతతత్వ బిజెపి ,టిడిపి,జనసేన కూటమిని ఓడించి రాజకీయ అంతమే లక్ష్యంగా దళితులు పంతం అని అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు నత్త యోనా రాజు తెలిపారు. గురువారం ఇనర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మరలి సీఎం కావాలని ఆకాంక్షిస్తూ రాషవ్యాప్తంగా పర్యటించటం జరిగిందన్నారు. ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలకు రెండు లక్షల 70 వేల కోట్లు డి బి టీ నాన్ డి బి టీ ద్వారా ఇస్తే దానిలో ఎస్సీలకు దాదాపు 70వేల కోట్లు ఇచ్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు లీగల్ స్టేట్ అడ్వైజర్ కోట జయరాజు, కృష్ణా జిల్లా అధ్యక్షులు సత్తెనపల్లి కిషోర్,నగర సీటీ అధ్యక్షురాలు యు.కనక మహాలక్ష్మి నాయకులు నామాల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

FORMAT C -1
DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **BOPPANA GANDHI**
S/o. Boppana Raghavendra Rao
Resident of D.No.24-28-6/24, Edupuganti Lakshmana Rao Street, Durgapuram, Vijayawada-520003, NTR District, AP.

Name of Political Party : **INDEPENDENT**

Election to Andhra Pradesh State Legislative Assembly from 80 -**Vijayawada Central Assembly Constituency.**

I **BOPPANA GANDHI,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SL No.	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	1 Addl Chief Metropolitan Megistrate Vijayawada	3265/2020 Dated: 01-10-2020 Machavaram PS FIR No. 278/2020	Part Heard Trial	Under sections 188,269 of IPC and section 179(1) R/w 177 MV Act 2016 and section 51(b) of Disaster Management Act -2005 in crime No 278/2020 of Macha varam PS Vijayawada city.

(B)Details about cases of conviction for criminal offences

SL No.	Name of Court & Date(s) of Order(S)	Description of office(s) & Punishment imposed	Maximum Punishment Imposed
1	NIL	NIL	NIL

సీపీఐ నేత వీరం బుచ్చిరామయ్య మృతి

విశాలాంధ్ర-ఏ కొండూరు : మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు వీరం బుచ్చి రామయ్య (78) అనారోగ్యంతో తమ ఇంటి వద్దనే మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. బుచ్చి రామయ్య పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేవారు తూర్పు మాధవరం గ్రామంలో చెరువు పోరంబోకు భూమి ఆక్రమించినపుడు ప్రభుత్వం పెట్టినకేసులు ఎదుర్కొని ఆ భూమిని పేదలకు పంచి పెట్టే వరకు పోరాడారు. సారా ఉద్యమంలో గ్రామంలోని మహిళలు అందరినీ సమీకరించి ఆ ఉద్యమంలో అగ్ర భాగాన నిలబడ్డారు. అలాగే ప్రభుత్వం వద్ద నుండి రైతులకు టేకు మొక్కలు సప్లై చేయించి వాటి పోషణ నిమిత్తం ప్రభుత్వంపై పోరాడి డబ్బులు ఇప్పించి రైతుల మన్ననలు పొందారు పార్టీలకతీతంగా గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించేవారు. పేద ప్రజలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే అక్కడ బుచ్చిరామైౖ ఉండి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిలబడేవారు. వయసును సైతం లెక్కచేయకుండా చనిపోయేంతవరకు పార్టీ సభ్యుడిగా కొనసాగుతూ పార్టీ కార్యక్రమంలో పాల్గొనేవారు. కమ్యూనిస్టు దిగ్గజం ఆకుతోట వెంకటరామయ్య సహచర్యంతో తన చిన్నతనంలోనే సీపీఐలో చేరి పార్టీపై బ్యాన్ ఉన్న రోజుల్లో రహస్య జీవితం గడుపుతున్న నాయకులకు సద్ధి ముసేవారు. ఉచ్చి రామయ్య మరణవార్త తెలిసిన వెంటనే సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్, సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగుల్‌మీరా, విస్సన్నపేట మండల పార్టీ కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు, మాధవరం శాఖ కార్యదర్శి ఆకుతోట సత్యనారాయణ, మహిళా సమాఖ్య నాయకులు సగ్గుర్తి కుమారి, మల్లాది తిరుపతమ్మ, ఎస్కే కరీముల్లా, పంబి మోహనరావు, ముచ్చింతల వెంకటేశ్వరరావు, ధారావత్ చిన్న, ఆరింపుల సంసోను తదితరులు బుచ్చి రామయ్య మృతదేహంపై అరుణ పతాకాన్నించి ఘనంగా నివాళులర్పించారు.

క్రికెట్‌లో టాప్-5 ఆధునిక పోకడలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): క్రీడా మైదానంలో వచ్చిన ఆధునిక పోకడల వలన గత కొన్నేళ్లలో క్రికెట్ ఒక ముఖ్యమైన పరిణామాన్ని చూసింది. క్రీడలు, వినోదాల సమ్మేళనం నుండి మహిళల క్రికెట్ పెరుగుదల వరకు, ఐపిఎల్ క్రీడ ఒక సాంస్కృతిక శక్తి కేంద్రంగా మారింది. అదనంగా, పరిమ్యాచ్ ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్ వంటి కార్యక్రమాలు, క్రికెట్ ఆటలకు కొత్త కోణాన్ని జోడించి, అభిమానుల అనుభవాన్ని మెరుగుపరిచాయి. క్రికెట్ వేడుక భారత్‌ను ఏకం చేస్తోంది. క్రికెట్ వేడుక- ఐపిఎల్ అనుభవాన్ని పెంపొందించడం, మహిళల క్రికెట్- సాధికారత, స్ఫూర్తిదాయకం, స్థిరమైన క్రికెట్ సాధన- మంచి భవిష్యత్తుకు భరోసా, ఎక్కువ డబ్బు, మరిన్ని అవకాశాలు- అభివృద్ధి, పెరుగుదల వంటి ఈ ఐదు అవకాశాలు క్రికెట్ భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయి. డైనమిక్ ఇంటర్‌ప్లే ద్వారా వినోదం, అందరినీ కలుపుకునిపోవడం, స్థిరత్వం, ఆర్థిక వృద్ధి ఆధునిక క్రికెట్ ప్రపంచంలో ముఖ్య అంశాలు. ఆకర్షణీయమైన ఐపీఎల్ నుండి మహిళల క్రికెట్, పర్యావరణం వరకు, మార్పు కోసం ఒక డైనమిక్ శక్తిగా అభివృద్ధి చెందుతుంది. పరిమ్యాచ్ ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్స్ వంటి కార్యక్రమాలు అభిమానుల అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తున్నాయి.

స్క్రాప్ ఈ-వేలం ద్వారా రూ.7.20 కోట్ల ఆదాయం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్ గత మే 8న నిర్వహించిన ఒకే ఈ-వేలంలో 1547 మెట్రిక్ టన్నుల స్క్రాప్ ద్వారా రూ.7.20 కోట్ల ఆదాయం పొంది రికార్డు సాధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ-వేలం ద్వారా 21,460 మెట్రిక్ టన్నుల స్క్రాప్‌ను విక్రయించి, రూ.89.94 కోట్ల ఆదాయాన్ని పొందింది. డివిజన్‌లోని వివిధ డిపోల నుండి స్క్రాప్‌ను పారవేసేందుకు స్టోర్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా ప్రతి సంవత్సరం ఇటువంటి 50 వేలం నిర్వహిస్తారు. స్క్రాప్ విక్రయంలో రైలు స్క్రాప్, ఎస్ & టి వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు, ఇనుము, ఉక్కు ఇతర లోహాలు వంటి పదార్థాలు ఉంటాయి, వీటిని ఇ-వేలం ద్వారా విక్రయిస్తారు.స్క్రాప్ సేల్‌లో రైల్వే బోర్డు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు డివిజన్ కృషి చేస్తుంది. ఈ సందర్భంగా డిఆర్‌ఎం నరేంద్ర ఎ. పాటిల్ మాట్లాడుతూ స్టోర్స్ డిపార్ట్‌మెంట్ కృషిని అభినందించారు.ఒకే ఈ-వేలంలో అత్యధిక ఆదాయాన్ని ఆర్జించినందుకు విజయవాడ డివిజన్ సీనియర్ డిఎమ్ఎమ్ కె.తిరుపతయ్య, ఇతర బృందాన్ని అభినందించారు. సమర్థవంతమైన ఆస్తుల నిర్వహణ, వ్యర్థాలను తగ్గించడంలో డివిజన్ యొక్క నిబద్ధతకు ఈ విజయం నిదర్శనమన్నారు. డివిజన్‌ను స్క్రాప్ రహితంగా, పచ్చదనంతో అన్ని అంశాలలో మరింత స్థిరంగా ఉండేలా చేయడానికి పరిపాలన నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: మొగల్రాజపురం సెక్షన్, లబ్బీపేట విద్యుత్ ఉపకేంద్రం, మహాత్మా గాంధీ ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు నిర్వహణ నిమిత్తం 10వతేది శుక్రవారం ఉదయం 8 నుంచి 10 గంటలకు వరకు వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు:

బందర్ రోడ్డు లో ఇరు వైపులా పశువుల హాస్పిటల్ రోడ్ నుండి డీ అడ్రస్ మాల్ మధ్య పీవీపీ సినిమా థియేటర్ నుండి డీవీ మ్యానర్ హోటల్ మధ్య, పీవీపీ రోడ్డుమొత్తం, వైవీ రావు హాస్పిటల్ రోడ్డు ఇరువైపులా, జమ్మిచెట్టు సెంటర్, లబ్బీపేట మొత్తం ఏరియా, కళానికేతన్ వెనుక ప్రాంతం మొత్తం, రఘురామ వీధి తదితర ప్రాంతాల్లో కరెంటు నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయా ప్రాంత విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

Declaration about criminal antecedents of candidates set up by the party

Name of Political Party: Reforms Party of India
Name of Election : General Election to Legislative Assembly'2024
Name of the State/ UT : Andhrapradesh

1	2	3	4		5	
Sl. No	Name of Candidate	Name of Constituency	Pending Criminal Cases		Details about cases of conviction for criminal offences	
			Name of Court, Case No. & Status of the case(s)	Section of Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	Adapaka Suribabu	15-Cheepurupalli 17-Nellamarla	**PDJ, Vizianagaram (Excise court) CC1355/2020 Trail**	**IPC 324, 323. Allegation is harm to child with Nail cutter**	Nil	Nil

Sd/- President
Reforms Party of India
1-10-50, Baptist Peta, Eluru, Andhrapradesh, 534001

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases:

Name and address of candidate : **MURALI KRISHNA AMBATI**
No: 2-1/3, 2nd WARD, PEDDETAMMA TALLI ROAD, MAMILLAPALLI (V), PONNUR(R) MANDAL, GUNTUR DISTRICT-522318.

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

Name of Election : **MEMBER OF LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH STATE**

Name of Constituency : **88-PONNUR**

I, **MURALI KRISHNA AMBATI** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

SL. No.	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and Brief description of offence(s)
1)	----	FIR No: 86/2024	Charges Not Yet Framed	188, 171-E, 171-F, 171-H IPC Violation of Election Rules
2)	----	FIR No: 114/2024	Charges Not Yet Framed	188, 143 R/W 149 IPC Violation of Election Rules
3)	----	FIR No: 98/2024	Charges Not Yet Framed	188, 171-F R/W 34 IPC Violationof Election Rules

(B) Details about cases of Conviction for criminal offences.

SL. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & Punishment Imposed	**Maximum Punishment Imposed**
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- MURALI KRISHNA AMBATI
88-PONNUR Legislative Assembly of Andhra Pradesh State

పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : సుజనా

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతానని బిజెపి పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుజనా చౌదరి స్పష్టం చేశారు. ఇంతకాలం ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని ఆయన అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్లో గురువారం సుజనా చౌదరి తో మీట్ ది ప్రెస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా చేయటానికి తగిన ప్రణాళిక తన దగ్గర ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అధ్యయనం చేశానని, అన్ని వర్గాల ప్రజల స్థితిగతులు తనకు అవగాహన అయ్యాయని వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి తగిన ప్రణాళిక తన దగ్గర ఉందన్నారు. రాష్ట్రంలో అనేక అంశాలు ఉన్నాయని అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని అదే విధంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో కూడా అనేక అంశాలు ఉన్నాయని వాటిని ప్రణాళిక అబద్ధంగా పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు .ఈ మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా రవి,ఐజె యు సభ్యులు ఎస్కేబాబు,సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి పాల్గొన్నారు.

నేడు గుంటూరులో ఇండియా కూటమి బహిరంగ సభ

విశాలాంధ్ర- తెనాలి : స్థానిక శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు గుంటూరు ఇండియా కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సభ జరుగుతుందని సీపీఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు పిలుపునిచ్చారు. తెనాలి పట్టణంలో గురువారం ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రూపు ప్రచార సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఆ సభకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. మాజీ ఎంపీ, సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డి.రాజా, మాజీ ఎంపీ సీపీఐ కార్యదర్శి సీతారాం ఏచూరి, మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఐ కేంద్ర కమిటి సభ్యులు ఎం.ఎ. గఫూర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ నాగేశ్వరరావు, ఇండియా కూటమి గుంటూరు పార్లమెంటు అభ్యర్థి సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావులు పాల్గొంటారు. ప్రజలు, పార్టీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మేరుగ మృతికి సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

తన తండ్రి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు స్ఫూర్తి చెంది కమ్యూనిస్టుగా పలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా కమ్యూనిస్టు నేతగా పిన్న వయస్సులోనే గుర్తింపు పొందారు. 20 సంవత్సరాల వయస్సులోనే మైలవరంలోని కనిమెర్ల పర్వతాపురం జరిగిన భూపోరాటంలో పేదల తరఫున ధైర్యసహాసాలతో పోరాడి పేదల తరఫున నిలిచారు. కమ్యూనిస్టు ఉద్దండునేతలైన మాజీ ఎమ్మెల్యే మైనేని లక్ష్మణస్వామి, పాశం చిట్టెయ్య, మండవ వెంకటనారాయణ, వెలగపూడి ఆజాద్, సుంకర సత్యనారాయణ, దమ్ము సత్యనారాయణ, బొడ్డు దేవసుందరం వంటి దిగ్గజాలతో ఉద్యమాలలో పని చేశారు. 22వ ఏటనే కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లు వంటి మేజర్ గ్రామానికి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈడుపుగల్లులో రెండు పర్యాయాలు సర్పంచ్‌గానూ, ఎంపీటీసీ సభ్యునిగాను ప్రజలకు నీతి నిజాయితీతో సేవందించారు. గ్రామంలోని ఎన్‌హెచ్ వెంబడి 400 కుటుంబాలకు బీసీ కాలనీతో పాటు కొత్తూరు, జర్నలిస్టు కాలనీలు ఈయన హయాంలోనే ఏర్పాటు చేయించారు. మద్దూరు లంక భూముల పెత్తందారుల చేతుల్లో నుంచి పేదల పంపిణీ ఉద్యమంలో విజయకుమార్ కీలకభూమి పోషించారు. గ్రామాభివృద్ధిలో తనదైన ముద్రవేశారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు అందుకున్నారు. కేరళ, చండీఘర్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జాతీయ మహాసభలలో రాష్ట్ర ప్రతినిధిగా పాల్గొన్నారు. నల్గొండ, తిరుపతి విజయవాడలలో జరిగిన సీపీఐ రాష్ట్ర మహాసభలకు ప్రతినిధిగా పాల్గొన్నారు. తమ గ్రామమైన ఈడుపుగల్లును సీపీఐ కార్యకర్తలు, నాయకుల ఖర్ఖానా లాగా నిలిపి, సీపీఐ కంచుకోటలా తయారు చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, జాతీయ కార్యవర్గసభ్యురాలు అక్కినేని వనజ, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి. కోటేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ కోటేశ్వరరావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు నజీర్, కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బుట్టి రాయప్ప, అక్కినేని చంద్రరావు, సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి టి.తాతయ్య, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెలగపూడి ఆజాద్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మున్నంగి నరసింహారావు, సీపీఐ నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, మోతుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, కాంచనరావు, లింగం పిలిఫ్, పోతురాజు నాగేశ్వరరావు, ఒడుగు రత్నకుమారి, కుమ్మా చిన కొండయ్య, జయప్రకాష్, సిహెచ్ శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, కొసూరు అప్పారావు, గుత్తికొండ రామారావు, సురేంద్రనాధ్ బెనర్జీ, పెనుమత్స రాజారత్నం, బుట్టి రాయప్ప, ఆర్ పిచ్చయ్య, కొడాలి ఆనందరావు, టైలర్ శ్రీనివాసరరావు, మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవానీ, ఓర్సు భారతి, రాణి గ్రామ నాయకులు మర్రి ముత్యాలు, బండి వెంకటరత్నం, బండి ప్రేమ్‌కుమార్, నల్లూరు సురేష్, కొప్పుల రమేష్, ఎస్టీయూ నాయకలు పికా ఇమ్మానియేలు, మండవ శ్రీనివాస్, సీపీఎం నాయకులు నాంచారయ్య, ఈడే కోటేశ్వరరావు, సీపీఐఎంఎల్ భీమవరపు ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ నాయకులు

పెద్దు వాసుదేవరావు, వి.ఉమామహేశ్వరరావు, కాట్రగడ్డ జోషి, పెద్దు నిర్మల విజయకుమార్ మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి జోహార్లర్పించారు. సీపీఐ ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ కార్యదర్శి పసుపులేటి వెంకయ్య ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు సీపీఐ సీనియర్ నాయకులు వలంకొండ బ్రహ్మం సంతాపం తెలిపారు. విజయకుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విజయకుమార్‌కు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు విజయ్‌కుమార్ అంతిమయాత్ర ప్రారంభవుతుందని తెలిపారు.

పామర్రు నియోజకవర్గ సమితి సంతాపం

విశాలాంధ్ర-కూచిపూడి : సీపీఐ సీనియర్ నాయకులు, ఈడుపుగల్లు మాజీ సర్పంచ్, సీపీఐ పెనమలూరు నియోజకవర్గం మాజీ కార్యదర్శి మేరుగు విజయ్‌కుమార్ ఆకస్మిక మృతి పార్టీకి తీరనిలోటని పామర్రు నియోజకవర్గ సీపీఐ సమితి నివాళులర్పించింది. ఆయన మృతి సమాచారంతో గురువారం నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు కోసూరు వెంకట అప్పారావు, చందోలు నాగేశ్వరరావు, కూచిపూడి గ్రామ శాఖ కార్యదర్శి కొండా నాగేశ్వరరావులు తరలి వెళ్లి ఈడుపుగల్లులో ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయనతో గల తమ సాన్నిహిత్యాన్ని వెల్లడించారు. కూచిపూడి సిపిఐ కార్యాలయంలో జరిగే పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొని పార్టీ అభివృద్ధికి ఇచ్చే పలు సూచనలు తమకు మార్గదర్శకాలని పేర్కొన్నారు. గ్రామ సర్పంచిగా, మండల పరిషత్ సభ్యునిగా ఆయన గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. అలాగే సిపిఐ జిల్లా కార్యదర్శిగా, ప్రజానాట్యమండలి కళాకారునిగా పలు ఉద్యమాల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన గొప్ప ఆదర్శ వాదిగా పేర్కొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఏపీకి మరోసారి ద్రోహం చేసిన మోదీ : బాబూరావు

విశాలాంధ్ర-విజయవాడ: సార్వత్రిక ఎన్నికల ప్రచారం కోసం రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రానికి ఏమి చేశారో... భవిష్యత్తులో ఏమి చేస్తారో ప్రకటించలేదని ఏపీకి మరోసారి ద్రోహం చేశారని ఇండియా కూటమి బలపర్చిన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి సీహెచ్.బాబూరావు అన్నారు. 23, 24వ డివిజన్‌లలో గిరిపురం, కస్తూరిబాయి పేట, సీతారాంపురం, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో బాబురావు ఇండియా కూటమి నేతలతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నాశనం కావడానికి బీజేపీ, వైసీపీలు కారణం అన్నారు. టీడీపీ, జనసేనతో ప్రత్యక్షంగా జతకట్టి, వైసీపీతో పరోక్షంగా కలిసి పని చేస్తున్న బీజేపీ రాబోయే కాలంలో రాష్ట్రంలో పెత్తనం కోసం కుట్రలు చేసే అవకాశం ఉందన్నారు. మోదీ మొండి చేయి చూపినా.. జగన్, చంద్రబాబు మౌనం వహించడం శోచనీయం అన్నారు. నీతి కబుర్లు చెప్పే తెలుగుదేశం, వైసీపీలు ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కమ్యూనిస్టులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన బాబురావు, సరోజ, క్రాంతి, సుబ్బారావు, సీపీఐ నగర నాయకులు కేవీ. భాస్కరరావు మాట్లాడారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని, అభివృద్ధి సాధిస్తామని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ఈ పర్యటనలో సీపీఎం నేతలు కే సరోజ, పీవీ ఆంజనేయులు, వై సుబ్బారావు, మురహరి, క్రాంతి, గురుమూర్తి , లక్ష్మణ, చిన్నారావు, రమణ, గౌరీ వినోద్ కుమార్, బెనర్జీ సీపీఐ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

– కుల సమీకరణలతో నిమగ్నమైన నేతలు

విశాలాంధ్ర-తాడికొండ : అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్రామాలలో ఎన్నికల ప్రచారం ఉపందుకుంది. ఇప్పటికే ఆయా రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, నేతలు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గ్రామాల వారీగా ఉదయం, సాయంత్రం ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. తాడికొండ నియోజకవర్గంలో పది మంది అభ్యర్థులు ఎన్నికల బరిలోకి దిగారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు సుడిగాలి పర్యటన చేస్తున్నారు. స్థానికంగా ఉన్న గ్రామ నాయకులు సైతం గ్రామాలలో విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు. గ్రామాలలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి కులాల వారీగా సమీక్షలు చేస్తున్నారు. వంట వార్పు కొనసాగిస్తున్నారు. రానున్న ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్ల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. కుల నాయకులతో సమీక్ష సమావేశాలు కొనసాగిస్తున్నారు.

లోకేష్ సమక్షంలో టీడీపీలోకి 260 కుటుంబాలు

విశాలాంధ్ర-తాడేపల్లి/మంగళగిరి: వైసీపీ నుంచి 260 కుటుంబాలు టీడీపీలో చేరాయి. మంగళగిరి పట్టణం 21వ వార్డుకు చెందిన గుంటి ప్రతాప్, మునగాల రమేష్, వంగర హనుమంతరావు ఆధ్వర్యంలో 200 చేనేత కుటుంబాలు, మంగళగిరి పట్టణం వకుళాదేవి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, బాపన య్య నగర్ 28వ వార్డుకు చెందిన దిడ్ల సత్యానందం ఆధ్వర్యంలో 30 కుటుం బాలు, మంగళగిరి రూరల్ మండలం నీరుకొండ గ్రామం నుంచి తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 15 మంది టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో యువనేత లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

బీజేపీ దుర్మార్గ విధానాలను ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కే ఉంది

విశాలాంధ్ర-గుంటూరు : బీజేపీ దుర్మార్గ విధానాలను ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని ఆ పార్టీ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి అన్నారు. తూర్పు నియోజక వర్గ పరిధిలో గురువారం ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తాన్‌వలి మాట్లాడుతూ 4 శాతం ముస్లిం రిజర్వేషన్‌లు, సీఏఏ, ఎన్ఆర్‌సీలపై వైసీపీ, టీడీపీ, జనసేన లకు స్పష్టత లేదని అన్నారు. వీరికి ఎవరికి ఓటు వేసిన మోదీకి మద్దతు ఇచ్చినట్లేనన్నారు. తూర్పు నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే అది ఇండియా కూటమి గెలుపుతోనే సాధ్యమని, 4 శాతం ముస్లిం రిజర్వేషన్‌ల అమలు, సీఏఏ, ఎన్ఆర్‌సీ రద్దు రాహుల్ గాంధితో మాత్రమే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పట్టణం అవ్వారు ఫంక్షన్ హాల్ నందు బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న వినుకొండ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోను గుంట్ల లీలావతి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు నాయ కులు పాల్గొన్నారు. మక్కెన మల్లికార్జునరావు, గోనుగుంట్ల లీలావతి మాట్లాడుతూ టీడీపీ హయాంలో బ్రాహ్మణులను ఎంత గౌరవంగా చూడడం జరిగిందని, అలాగే బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ పదవి కూడా ఇవ్వడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడగానే బ్రాహ్మణులకు పెద్దపీట వేసి తిరిగి కార్పొరేషన్ పునరుద్ధరించి అన్ని పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

బీఎల్వోలకు శిక్షణ

విశాలాంధ్ర-గురజాల: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురజాల నియోజకవర్గ పరిధిలోని బిఎల్వోలకు, 27 సెక్టార్ల అధికారులకు గురజాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమణ కాంత్ రెడ్డి గురువారం శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా 12వ తేదీ ఈవిఎం డిస్ట్రిబ్యూషన్, 13వ తేదీన జరిగే ఎన్నికలకు సంబంధించిన అంశాలపై తీసుకోవలసిన జాగ్ర త్తలు వివరించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గం లోని ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండా పార్టీలను గెలిపించుకోవాలని కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను చట్టసభలకు పంపించవలసిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ నాయకులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం మంగళగిరి నగరంలో రత్నాల చెరువు, 21,22 వార్డులో అలాగే సాయంత్రం లక్ష్మీ నరసింహస్వామి కాలనీ, ఎమ్మెస్ ఎస్ కాలనీలలో, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుంటూరు సీపీఐ పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌కు కంకి కొడవలి గుర్తుపై, మంగళగిరి నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకర్‌కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీలతో గెలిపిం చాలని ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయకార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్య నారాయణ, జమీర్ భాష, ఎం వెంకటేశ్వరరావు, బి వెంకటేశ్వరరావు, గంజి పట్టాభి, గంజి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల: ఇండియా కూటమి బలపరిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ జంగాల అజయ్ కుమార్, మంగళగిరి నియోజక వర్గ సీపీఎం అభ్యర్థి కామ్రేడ్ జొన్న శివశంకర్‌లను మే 13 జరిగే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలోని ఈమని, నల్ల మేకల వారి పాలెం, తాడిపోయిన వారి పాలెం, చుక్కపల వారి పాలెం, పెదపాలెం, చిన్న పాలెం, శృంగారపురం గ్రామాలలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు యార్లగడ్డ శివయ్య, జెట్టి బాలరాజు, జాలాదిజాన్ బాబు, కాసా రాంబాబు, మహంకాళి సుబ్బారావు, యార్లగడ్డ లక్ష్మి, జ్యోతి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జొన్నా శివ శంకరరావును గెలిపించుకుంటాం

విశాలాంధ్ర-మంగళగిరి: కాంగ్రెస్, సీపీఐ పార్టీల మద్దతుతో ఇండియా కూటమి తరపున బరిలోకి దిగుతున్న సీపీఎం పార్టీ మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్న శివశంకర రావును గెలిపించుకుంటామని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, యువజన కాంగ్రెస్ మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు తాయి సుధీర్ స్పష్టం చేశారు. కాపు జేఏసీ కాపు జాగృతి నాయకులు సంయుక్తంగా గురువారం మంగళగిరిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాయి శ్రీనివాసరావు, తాయి సుధీర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. జొన్న శివశంకర్ విజయానికి సహకరించాలని కోరారు. ఈనెల 10వ తేదీన శుక్రవారం జరగనున్న బైక్ ర్యాలీలో తాను కూడా వంద మందితో కలిసి హాజరవుతానని తెలిపారు. కాపు జెఏసి నాయకులు, కాపు జాగృతి జిల్లా నాయకులు జొన్న రాజేష్, నాయకులు దాసరి దుర్గా మల్లేశ్వరరావు, సింగంశెట్టి సాయి సందీప్, గాజుల సురేష్, తాడికొండ వాసు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు వాహనాన్ని ఢీకొన్న సిటీబస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి : గుంటూరు హెడ్ క్వార్టర్స్ నుంచి సీఎం బందోబస్తుకు వస్తున్న పోలీసు వాహనాన్ని సీతానగరం రైల్వే ట్రాక్ కింద అమరావతి నుంచి విజయవాడ వైపు వెళు తున్న 301 నెంబర్ గల సిటీ బస్సు వేగంగా ఢీకొనడంతో డ్రైవర్‌కి స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే డ్రైవర్‌ని హాస్పిటల్‌కి తరలించారు. పోలీసులకు పెనుప్రమాదం తప్పింది.

దస్తావేజులు పోయినవి

నేను, జలసూత్రం యశోద, భర్త సాంబశివరావు, చినకాకాని, గుంటూరు జిల్లా నాకుగల చినకాకాని గ్రామం, మంగళగిరి మండలంలోని డి.నెం.218లో గల య.0.78 సెంట్లు ఆస్థి తాలూకు ఒరిజినల్ విక్రయ ద.నెం.367/1967, 2241/1966, 917/1966, 906/1966, యస్. ఆర్.ఒ. మంగళగిరి, నేను డి.03-05-2024న ఉదయం గం.10.00కు మంగళగిరి మండల రెవిన్యూ ఆఫీసుకు వెళ్ళు నిమిత్తం చినకాకాని ఆటోస్టాండుకు దగ్గరలోగల జిరాక్స్ షాపు వద్దకు వెళ్ళి చూసుకొనగా పై ఒరిజినల్ దస్తావేజులు పోయినది. ఎవరికైనా దొరికినచో నాకుగాని, మంగళగిరి రూరల్ పోలీసువారికిగాని అందజేయవలెను. తగు పారితోషికము ఇవ్వబడును.

మంగళగిరి, ఇట్లు
డి.04-05-2024 జలసూత్రం యశోద,
భర్త సాంబశివరావు,
చినకాకాని, గుంటూరు జిల్లా,
సెల్ నెం:9393064363

Format C-1

(for candidate to publish in Newpapers, TV)

Declaration about Criminal Cases:

Name and address of candidate : **GUNDALA SAIDULU, S/o. YELLAIAH, R/o.H.No.1-92, THUMRUKOTA (V), RENTACHINTALA (M), PALNADU DISTRICT-522 ANDHRA PRADESH STATE**

Name of political party : **BAHUJAN SAMAJ PARTY**

Name of Election : **MEMBER OF LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH STATE**

Name of Constituency : **101-MACHERLA CONSTITUENCY**

I, **GUNDALA SAIDULU** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

SL. No	Name of Court	Case No. and Dated	status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1)	At Hon'ble Junior Civil Judge's Court Nidamanoor	C.C. No.102 of 2018 (FIR No.142 /2016 of Haliya Police Station)	For framing of charges	Secs.498-A, 497, 324 and 506 of IPC 498-A of IPC Husband or relative of husband of a woman subjecting her to cruelty. 497 of adultery IPC-criminalized 324 of IPC-voluntarily causing hurt by dangerous weapon or means 506 of IPC-Punishment for criminal intimidation.
2)	Not Applicable (Not yet assigned CC number)	FIR.No.61/ 2024 of Macherla Town P.S.	Is under Investigation.	Secs.188, 171-H of IPC On 16-04-2024 prior to 5.00 P.M., at Bank Colony, 16th Ward Secretariat Area, Macherla Town, the candidate as BSP party leader going on his Tata magic by displaying BSP Political party flags by violating the MCC code of General Elections

(B) Details about cases of Conviction for criminal offences.

SL. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- GUNDALA SAIDULU
101-MACHERLA Legislative Assembly of Andhra Pradesh State

2024లో వైసీపీదే అధికారం

విశాలాంధ్ర-రెంటచింతల : 2024లో వైఎస్సార్‌సీపీదే విజయమని, ఆ విషయాన్ని లోకేష్ తన రెడ్ బుక్‌లో రాసిపెట్టుకోవాలని నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కోరారు. మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో కలసి తుమ్మకోటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మకోట గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ భారీ గజమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రతి గడప గడపకు ఆ సంక్షేమ ఫలాలు అందించిన సీఎం జగనన్నకు మీ అందరి చల్లని ఆశీస్సులు దీవెనలు అందించాలని కోరారు.

అనంతరం ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ పార్టీలు, కులాలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా సహాయం చేశామనే దమ్ము, ధైర్యం మనకుందన్నారు. కుట్రలు, కుతంత్రాలు, మోసాలు, వెన్నుపోటు రాజకీయాలు చేస్తూ బ్రహ్మానందరెడ్డిని ఇక్కడికి ఇన్‌చార్జిగా పంపించి అనేక రకాల ఫ్యాక్షన్ గొడవలను చంద్రబాబు ప్రోత్సహిస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, మోర్తల ఉమా, ఎంపీపీ సంపూర్ణమ్మ, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్‌రెడ్డి, శుభన్ బి,ముక్క శ్రీను, జూలి సత్యాలు, మేకల మల్లయ్య, షేక్ సైశావలి, కర్రా సత్యానందం పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases:

Name and address of candidate : **Mekala Venu Madhava Reddy, 1-69, Pakalapadu post, Sattenapalli Mandal, Palnadu Dist. Pin-522403.**

Name of political party: **INDEPENDENT**

Name of Election : **General Election 2024**

Name of Constituency: **98-Sattenapalle Assembly Constituency**

I, **Mekala Venu Madhava Reddy** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)	Pending criminal cases			
SL. No.	Name of Court	Case No. and Dated	status of case(s)	Section(s) of Acts concernedand Brief description of offence(s)
1)	Judicial Magistrate of First Class: Dhone	83/2023 Dated: 14.04. 2023	Pending	U/s 379 IPC, Reported in the PS on 14.04.2023 at 13.00 hours where in the accused Venu madhava Reddy, S/o. Boosi Reddy resident of hyderabad committed theft of steel weighing about 35,060 kgs worth about Rs. 24,21,025 and took away in Lorry bearing No. TS07UG 2079. Basing on the complaint given by the complainant B.Janardhan Reeddy age 48 yrs. S/o. B.Adinarayana Reddy resident of H.No.1-330, kalavathi Nilayam, Dwaraka Nagar of Ananta Puram town case was registered hence the F.I.R.

Sd/- Mekala Venu Madhava Reddy
98-Sattenapalle Legislative Assembly of Andhra Pradesh State

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of poll

Format C-1

(For Candidate to publish in news Papers, TV)

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **POTLURI RAVINDRA KUMAR,** 59-8-3/1 Potluri Venkateswara rao street, gayathri nagar, PATAMATA VJ Polytechnic, Krishna, Andhra Pradesh - 520008

Name of political party : **INDEPENDENT PARTY**

Name of Election : **GENERAL ELECTION - 2024**

Name of Constituency : **71-GANNAVARAM**

I **POTLURI RAVINDRA KUMAR** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.NO.	Name of court	Case No. and dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	XIIth ADDL. METROPOLITAN MAGISTRATE : GANNAVARAM	FIR NO.120/2024 Of GANNAVARAM POLICE STATION	UNDER INVESTIGATION	OFFENCE U/S 188 IPC

(B) Details about cases of conviction for criminal offences

S.NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- POTLURI RAVINDRA KUMAR
71-GANNAVARAM ASSEMBLY CONSTITUENCY

టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు అని, ఎన్డీఏ కూటమిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ జాయింట్ సెక్రటరీ, మైనార్టీ సేన రాష్ట్ర అధ్యక్షులు షేక్ సుభాని గుర్తు చేశారు. టీడీపీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగళ్ళా మాధవి గెలుపు కోసం తోపుడు బండ్ల వ్యాపారస్తులకు టీడీపీ మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరిస్తూ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఇప్పటికే ముస్లింల రిజర్వేషన్లను కాపాడతానని ప్రకటన చేశారని, చంద్రబాబు వస్తేనే ముస్లింలకు ఆంక్షలు లేని దుల్హన్ పథకం అమలు, అంబేద్కర్ విదేశీ విద్య, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు లభిస్తాయని అందుకే ముస్లింలందరూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి టీడీపీని గెలిపించాలని కొబాల్డ్ పేట మసీదు వద్ద, గుజ్జనగుండ్ల, దేవాపురం ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

పిన్నెల్లిని గెలిపించాలి

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని శ్యామ రాజుపురం గ్రామంలో గురువారం వైసీపీ మాచర్ల అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపిం చాలని కోరుతూ తల్లి పిన్నెల్లి రాములమ్మ, చెల్లెలు జవ్వాజి నాగమణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.

TATA

టాటా క్యాపిటల్ లిమిటెడ్

నమోదిత చిరునామా: టవర్ ఎ, 11వ అంతస్తు, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్రావ్ కదమ్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై- 400013.

బ్రాంచ్ చిరునామా: 3వ అంతస్తు, పున్నయ్య & వజ్రమ్మ కాంప్లెక్స్, డి. నం:59-6-17, కంచుకోట వారి వీధి, రామచంద్ర నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520008.

స్థిర ఆస్తి విక్రయం కొరకు అమ్మకపు ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 లోని నిబంధన 8(6) కింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8 (6)తో చదివే సెక్షన్ 13(12) కింద స్థిర ఆస్తుల విక్రయానికి ఇ-వేలం విక్రయ నోటీసు.

లోన్ ఎక్కౌంట్ నం.లు TCFLA0454000010952038 శ్రీ వనమా రామచంద్రరావు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా... కంపెనీల చట్టం, 1956 నిబంధనల కింద ఏర్పాటు చేయబడి పెనిన్సులా బిజినెస్ పార్క్, టవర్ ఎ, 11వ అంతస్తు, గణపత్రావ్‌కదమ్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై- 400013 నందు రిజిస్టర్డ్ కార్యాలయం మరియు ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రదేశాలలో ("బ్రాంచ్") కార్యాలయాలు కలిగియున్న అనేది నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన టాటా క్యాపిటల్ లిమిటెడ్ (టీసీఎల్) నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ), ముంబై **24.11.2023** నాటి ఆదేశాల ప్రకారం టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("టీసీఎఫ్ఎస్ఎల్") మరియు టాటా క్లీన్‌టెక్ క్యాపిటల్ లిమిటెడ్ ("టీసీసీఎల్") బదిలీదారులు మరియు టాటా క్యాపిటల్ లిమిటెడ్ (టీసీఎల్)ల మధ్య అరేంజ్‌మెంట్ స్కీమ్‌ను మంజూరు చేసింది. సెక్షన్ 66 మరియు కంపెనీల చట్టం, 2013 ("చెప్పిన స్కీమ్")లోని ఇతర వర్తించే నిబంధనలతో పాటు సెక్షన్ 230 నుండి 232 నిబంధనల ప్రకారం బదిలీదారుగా పరిమితం (టీసీఎల్) చేయబడింది. దాని పరంగా టీసీఎఫ్ఎస్ఎల్ మరియు టీసీసీఎల్ (బదిలీ కంపెనీలు) దాని అండర్‌టేకింగ్‌తో పాటుగా, మరింత ప్రత్యేకంగా వివరించిన విధంగా అన్ని ఆస్తులు, అప్పులు, హక్కులు, ప్రయోజనాలు, ఆసక్తి, సుంకాలు, బాధ్యతలు, రుణభారాలు, ఒప్పందాలు, సెక్యూరిటీలు మొదలైన వాటితో పాటుగా టీసీఎల్ తో విలీనం అయ్యాయి. పేర్కొన్న పథకం అమలులో ఉన్న తేదీ అంటే **01.01.2024** నుండి. పేర్కొన్న ఆర్డర్ మరియు స్కీమ్‌కు అనుగుణంగా, టీసీఎఫ్ఎస్ఎల్ ద్వారా అమలు చేయబడిన అన్ని సదుపాయ పత్రాలు మరియు దానికి సంబంధించి అన్నింటిని దరఖాస్తుదారు కంపెనీకి బదిలీ చేసినందు వల్ల వారి (రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు) నుండి నిబంధనలకు లోబడి దానిని క్లెయిమ్ చేయడానికి అర్హులు.

టాటా క్యాపిటల్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటర్/టీసీఎల్) తనఖా పెట్టబడి అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడిన ఈ దిగువ వివరించిన స్థిర ఆస్తిని **2024 మే 31వ తేదీన "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు" & "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఉన్నది ఏదైనా" మరియు "రికోర్స్ లేకుండా"** ప్రాతిపదికపై విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)కు నోటీసు ఇవ్వడమైనది.

చట్టంలోని సెక్షన్ 13(2) కింద తేదీ 08 జూలై, 2022 నాటి డిమాండ్ నోటీసు ద్వారా డిమాండ్ చేసినట్లుగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు/హామీదారులు అనగా **(1) శ్రీ వనమా రామచంద్రరావు, తండ్రి మాధవరావు,** హెచ్.నం.16-18-41, బూరెలవారి వీధి, పొట్టి శ్రీ రాములు విగ్రహం దగ్గర, పాత గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522003, **(2) శ్రీమతి గులక్ష్మీ గ్రంధి, భర్త వనమా రామచంద్రరావు,** హెచ్. నెం.16-18-41, బూరెలవారి వీధి, పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర, పాత గుంటూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522003. నుండి **రుణ ఖాతా నంబర్ టీసీఎఫ్ఎల్ఏ 0454000010952038 (పునరుద్ధరించిన ఖాతా -పాత ఖాతా నం.5627913)** లో హామీగా ఉన్న రుణ బకాయి **08.07.2022 నాటికి రూ. 78,50,468.00/- (డెబ్బై ఎనిమిది లక్షల యాభైవేల నాలుగువందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని రాబట్టుకునేందుకు హామీగా పెట్టబడిన ఆస్తి విక్రయించాల్సి ఉందును.

ఎటువంటి వాయిదా/నిలిపివేయడం లేకుండా దిగువ పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని '3వ అంతస్తు, పున్నయ్య & వజ్రమ్మ కాంప్లెక్స్, డి.నం:59-6-17, కంచుకోటవారి వీధి, రామచంద్ర నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520008లో ఉన్న టీసీఎల్ బ్రాంచ్ కార్యాలయం నందు **2024 మే 31వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు** ఈ-వేలం ద్వారా విక్రయించబడునని నోటీసు ఇవ్వడమైనది.

ఆస్తి కొనుగోలు కోసం ఈఎండీ డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సీలు చేయబడిన ఇ- వేలం టెండర్లను **టాటా క్యాపిటల్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి 2024 మే 30వ తేదీన సాయంత్రం 5.00 గంటల వరకు స్వీకరించెదరు.

హామీగా పెట్టిన ఆస్తి వివరాలు	స్వాధీనత టైపు నిర్మాణాత్మకం/ భౌతికం	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు సొమ్ము (రూ.)
గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పాత గుంటూరు, బూరెలవారి వీధి వద్ద ఉన్న టీఎస్ నం.479, బ్లాక్ నం.4లో 172 చదరపు గజాలు కలిగియున్న ఇంటి నెం.16-18-41 ఆధారంగా ఉన్న స్థిర ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: ఎ.కోటి వీరయ్య మరియు ఇతరుల ఆస్తి-71.6 అ॥లు, **దక్షిణం:** ఎం. వెంకట నరసింహారావు ఆస్తి-27.0 అ॥లు, **పడమర:** కె.వెంకులు ఆస్తి-33.9 అ॥లు. **మళ్లీ దక్షిణం:** కె.వెంకులు ఆస్తి-7.0 అ॥లు, **మళ్లీ దక్షిణం:** కె.వెంకులు ఆస్తి-7.0 అ॥లు.	నిర్మాణాత్మకం	రూ. 57,03,000/- (యాభై ఏడు లక్షల మూడు వేల రూపాయలు మాత్రమే)	రూ. 5,70,300/- (ఐదు లక్షల డెబ్బైవేల మూడు వందల రూపాయలు మాత్రమే)

విక్రయానికి పెట్టిన హామీగాపెట్టి ఆస్తి/ఆస్తి వివరాలు పై షెడ్యూలు ప్రకారం ఉన్నవి. పైన వివరించిన విధంగా హామీగా పెట్టిన ఆస్తి లోపల ఏదైనా కదిలించే వస్తువులు/హౌస్ హెూల్డ్ ఇన్వెంటరీ ఉన్నట్లయితే వేలం విక్రయ నోటీసులో ప్రత్యేకంగా వివరించబడనంత వరకు హామీగా పెట్టిన ఆస్తితో పాటు అమ్మకానికి అందుబాటులో ఉండవు. పైన పేర్కొన్న బకాయి మొత్తం వడ్డీ మరియు వ్యయాలు (విక్రయ వ్యయం సహా) 'అధీకృత అధికారి'కి సమర్పించినా లేదా సదరు బకాయి మొత్తం, వడ్డీ మరియు వ్యయాలు చెల్లించినట్లుగా ఆధారం ఇచ్చి ఆయన సంతృప్తి చెందినా విక్రయం నిలుపుచేయబడును. విక్రయ ప్రక్రియలో బాధ్యులుగా ఉన్న ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆస్తిని సొంతం చేసుకొనుట లేదా ఆస్తి విక్రయంలో ఏదేని ప్రయోజనం పొందేందుకు యత్నించడం కోసం బిడ్ వేయరాదు. విక్రయ తేదీకి ముందుగా రుణగ్రహీత **టాటా కేపిటల్ లిమిటెడ్** కు పూర్తి బకాయిని చెల్లించిన పక్షంలో విక్రయం నిలిపివేతకు అర్హమైనది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లో పేర్కొన్న నిబంధనలు, షరతులకు లోబడి విక్రయం ఉండును. ఇ-వేలం **https://bankauctions.in** ద్వారా **మే31, 2024 మ.2 గం. నుండి 3 గం.ల** వరకు ప్రతిసారి 10 నిమిషాల పరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఆస్తి కొనుగోలు కొరకు అన్ని బిడ్లను పైన పేర్కొన్న విధంగా **'టాటా కేపిటల్ లిమిటెడ్'** పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో ధరావత్తు సొమ్ము డిపాజిట్‌తో పాటు సమర్పిం చవలెను. ఆస్తి తనిఖీ **మే18, 2024, ఉ.11 గం.** నుండి **సా.5.00 గం.ల** మధ్య చేసుకోవచ్చును.

సూచిక : బెల్ట్వాహిక బిడ్డర్లు అధీకృత అధికారి శ్రీ పిల్లుట్ల రాధా మాధవ్‌ను ఇ-మెయిల్ ఐడి-**p.madhav@ tatacapital.com** మరియు మొబైల్ నం. **919160126699** ద్వారా సంప్రదించవచ్చును. విక్రయం యొక్క వివరాణాత్మక నియమ నిబంధనల కోసం దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **https://bit.ly/3JPKW10** నందు ఏర్పాటు చేసిన లింక్‌ను దయచేసి చదువ గలరు. లేదా అధీకృత అధికారి లేదా సర్వీస్ ప్రొవైడర్ M/s.4 Closureను సంప్రదించగలరు.

ప్రదేశము : విజయవాడ (ఆంధ్రప్రదేశ్)
తేదీ : 10-05- 2024

సం/- అధీకృత అధికారి
టాటా కేపిటల్ లిమిటెడ్

నేడు, రేపు అయోధ్య రామ ఉత్సవ్-2024

విశాలాంధ్ర-గుంటూరు : భారతమునీ కూచిపూడి నృత్య కళాక్షేత్రం, 'సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్స్' సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 10, 11 తేదీలలో గుంటూరు బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని అన్నమయ్య కళావేదికపై 'అయోధ్య రామ ఉత్సవ్-2024' నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్ గురుశ్రీ వి.రంగమణి ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు తమ కళా ప్రదర్శనలు ప్రదర్శిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, డాక్టర్ షేక్, డాక్టర్ ఎం.సుధాకర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

లీలావతి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక 30వ వార్డ్ నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ పథకాల గురించి వివరిస్తు వారి సమస్యలు తెలుసుకున్న వినుకొండ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

కార్డియాక్ సెంటర్లను సందర్శించిన డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ కె.విజయలక్ష్మి గుంటూరు పట్టణం సందలి 'సందన హాస్పిటల్', 'వెంకటేశ్వర నర్సింగ్ హోమ్', 'కాటూరి వైద్యశాల', తెనాలి పరిధిలోని టీవీసీ హాస్పిటల్ను, వి-కార్డియాక్ సెంటర్లను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అందులోని స్కానింగ్ సెంటర్లు, ఫైర్ ఎక్విప్మెంట్, బయో మెడికల్ డిస్పోజల్ను పరిశీలించారు. అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనలు, ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డెమో ఎ.జయప్రసాద్, జీవన్ బాబు, సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో కొత్తపల్లి జవహర్ సమావేశం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాలు. తిరిగి సంక్షేమ పథకాలు అందుకొని ఆర్థిక అభివృద్ధి సాధించేదుకు ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు, టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి జీవి ఆంజనేయులు, నరసరావుపేట పార్లమెంటు టీడీపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, టీడీపీ రాష్ట్ర ఎన్నికల ప్రచార బాధ్యులు మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్ అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 ఎన్నికల్లో జగన్రెడ్డి బైబిల్తో తన తల్లిని వెంటబెట్టు కుని, మొసలి కన్నీరు కార్చిన కారణంగా, 90 శాతం మంది ఎస్సీ ఎస్టీలు, ఆదరించిన కారణంగా ముఖ్య మంత్రి అయ్యాడయాన్నారు. జగన్ క్రైస్తవ మతస్తుడే కాదని, ఆయన ఒక బైబిల్ దొంగ అని అన్నారు. జగన్ క్రైస్తవ మతస్థుడైతే, ఆనాడు స్వరూపానంద చారి కాళ్లు ఎలా పట్టుకున్నాడని, నీళ్లల్లో దిగి పిండ ప్రధానం ఎలా చేశాడని జవహర్ ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే చర్చిలపై దాడులు, దళితులపై దాడులు జరుగుతాయని కొందరు కుహనా పాస్టర్లు విషప్రచారం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి, జీవి, ఎంపీ టీడీపీ అభ్యర్థి శ్రీకృష్ణ దేవరాయలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు జవహర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు, శివప్రసాద్, ఏనమల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సీఆర్సీఐ దైవ సేవకులకు పట్టాల బహూకరణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక గాంధీనగర్ 'పవర్ గాస్పెల్ గుంటూరు రెవరెండ్ పి. వరప్రసాద్' ఆధ్వర్యంలో కౌన్సిల్ ఆఫ్ రిఫార్మ్డ్ చర్చెస్ ఆఫ్ ఇండియా వైజాగ్ వారు 2023-24 సంవత్సరానికి సంబంధిం చిన దైవ సేవకులకు పట్టాల బహూకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వేదాంత విద్యలో భాగంగా 20 మంది దైవ సేవకులకు సర్టిఫికెట్లు, వివాహ పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్చ్ బిషప్ జి.విజయరాజు, బిషప్స్ నతానియేల్, దేశిరాజు, ఆయా జిల్లాల సీఆర్సీఐ ఇన్చార్జ్, రెవరెండ్స్, పాస్టర్స్, ఇవాంజెలిస్టులు, బైబిల్ ఉమెన్స్, స్థానిక సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి : కన్నా

విశాలాంధ్ర- సత్తెనపల్లి : రూరల్ మండల గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మరియు లావు శ్రీకృష్ణదేవరాయలు సోదరి, లావు రుద్రమదేవి లకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా కన్నా మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేయడం అంటే స్వేచ్ఛగా జీవించే హక్కును కోల్పోతున్నట్లేనన్నారు. రాజధాని అమరావతితో ఈ ప్రాంత అభివృద్ధిని ప్రజలు కోరుకోవాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అంటే స్వేచ్ఛగా జీవించే హక్కును కోల్పోతున్నట్లే అని ప్రజలు అర్థం చేసుకోవాలని తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ప్రజా రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తానని నమ్మించి జగన్మోహన్ రెడ్డి 2019లో ఉమ్మడి గుంటూరు జిల్లా వాసుల్ని మోసం చేశాడన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తమ బిడ్డల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు కోసం సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కన్నా లక్ష్మీనారాయణ కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్లు సందర్శన

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ టౌన్ సీఐ సాంబశివరావు, ఎస్సై పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదకంచెర్ల, ఏనుగుపాలెం గ్రామాలలోని పోలింగ్ బూతులను గురువారం సందర్శించి స్థానిక ప్రజలతో సమావేశం అయ్యి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని పోలింగ్ బూతు పరిధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

రాజమండ్రిలో చంద్రబాబు, జగన్లు భారీ రాజకీయ వ్యాపారానికి తెరలేపారు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాజమండ్రిలో చంద్రబాబు, జగన్రెడ్డి పార్టీల అభ్యర్థులు భారీ రాజకీయ వ్యాపారానికి తెరలేపారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. చంద్రబాబు, జగన్ పార్టీలు ఇప్పటికే రాజమండ్రిలో కొంతమంది పేట పెద్దలకు రూ.10లక్షలు, రూ.15 లక్షలు చొప్పున ఇచ్చేసి మమా అనిపిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు ఓటుకు రూ.5 వేలు అయినా పర్వాలేదు అంటుంటే, జగన్రెడ్డి రూ.7వేలు అయినా పర్వా లేదు అంటున్నారని, రాజమండ్రిలో నికరంగా 50వేల ఓట్లను రూ.5వేలుకు కొనండి అని చంద్రబాబు పార్టీ నుంచి ఇప్పటికే ఓట్ల నిమిత్తం కొనుగోలుకు రూ.25కోట్లు రాజమండ్రి చేరినట్లు ఆరోపించారు. దొంగా పోలీస్ ఆట చూస్తున్న రాజమండ్రి ఓటర్లు చంద్రబాబు, జగన్ పార్టీ అభ్యర్థులను ఓడించి గుణపాఠం చెప్పటం ఖాయమన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర-శావల్యాపురం: సమస్యాత్మక గ్రామాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, పోలింగ్ కేంద్రాల వద్ద నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పల్నాడు జిల్లా ప్రత్యేక పోలీసు ఎన్నికల పరిశీలకులు అజీత్ సింగ్ ఆదేశించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామమైన వేల్పూరు పోలింగ్ కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, పోలింగ్ రోజు వివాదాలు తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించించి పలు సూచనలను చేశారు. ఆయన వెంట రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ రావు, ఎస్సై చల్లా సురేష్, కానిస్టేబుల్ ఉన్నారు.

టీడీపీ నాయకుడుపై వైసీపీ నేతల దాడి

విశాలాంధ్ర-గురజాల: వైసిపి నేతలు అర్ధరాత్రి చేసిన దాడిలో టీడీపీ నేత తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని చర్లగుడిపాడు గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చి వెళ్లిన అనంతరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పొట్ల లక్ష్మీ నారాయణ వైసీపీ నేతలతో తన ఇంటి ముందు జెండాలు, పూలు, చెత్త, బాటిల్స్ శుభ్రం చేయమని అడగడంతో వాగ్వాదం మొదలైంది. మాటలతో మొదలైన వాగ్వాదం తీవ్ర ఘర్షణగా మారడంతో ఘర్షణలో కొంతమంది వైసీపీ నేతలు టిడిపి సీనియర్ నాయకుడు లక్ష్మీ నారాయణపై రాడ్లతో దాడికి పాల్పడ్డారు. తలకు తీవ్ర గాయం అవ్వడంతో నాలుగు కుట్లు పండినట్లు బంధువులు తెలిపారు. అనంతరం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

Format C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **RAMU VENIGANDLA, 10-15A-DA, Santhi Nagar, Gudivada, Krishna, Andhra pradesh- 521301**

Name of political party: **TELUGU DESAM PARTY (TDP)**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ASSEMBLY ELECTIONS 2024**

*Name of Constituency: **72-GUDIVADA ASSEMBLY CONSTITUENCY**

I **RAMU VENIGANDLA** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	status of case(s)	Section(s) of acts concerned and brief description of offence(s)
1	Principal Jr. Civil Judge cum Judicial 1st class Magistrate, Gudivada.	FIR/C.NO. 221/2023, PS: GUDIVADA II TOWN U.P.S.	Under Investigation	341,143,188 v/w 149 IPC & Allegation in the complaint was unlawful assembly and blocked The road & wrongfully restraint the common public traffic, disobedience to order.
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL

(B) Details about cases of conviction for criminal offences

Sl. No	Name of Court & Date(s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

(RAMU VENIGANDLA)

పోలింగ్‌కు ఏ సమస్యలు లేకుండా చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈ నెల 13 జరగనున్న పోలింగ్ కు ఏ సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు ప్రణాళికాబద్ధంగా తీసుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాల యంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్‌లో పోలింగ్ రోజు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు, పిడిఎంఎస్ యాప్ వినియోగం, ఉదయం 5 గంటలకల్లా మాక్ పోలింగ్ జరిగేలా, ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే పరిష్కార చర్యలు తీసుకోవడం, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఈఈ సుందర్రామిరెడ్డి ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందితో ఆయా ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనంతరం ఈ నెల 12 జరిగే పోలింగ్‌కు సంబందించిన మెటీరియల్ పంపిణీ కేంద్రమైన ఏసి కాలేజిని పరిశీలించారు.

మత సామరస్యం కూటమితోనే సాధ్యం : చదలవాడ

విశాలాంధ్ర-నరసరావుపేట: కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు రేపే జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమేందుకు సిద్ధం కావాలని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డా. చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణంలోని విజయ్‌కుమార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన మైనార్టీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. అబ్దుల్ సలాం, మిస్బా లాంటి మైనార్టీల ప్రాణాలు బలిగొన్న జగన్ రెడ్డికి మైనార్టీలు ఓటేస్తే మిగిలిన వారి ప్రాణాలకు గ్యారెంటీ ఉంటుందా అని ప్రశ్నించారు. ఎజగన్ రెడ్డి మైనార్టీల ఓటు కోసం దిక్కుమాలిన రాజకీయాలకు పాల్పడుతున్నాడని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

గుంటూరును తీర్చిదిద్దుకుందాం: మంత్రి రజిని

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరాన్ని పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుకుందామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. స్థానిక శ్యామలానగర్ రెండో లైనులోని మంత్రి నివాసానికి గురువారం నగరంలోని పలు ప్రాంతాల నుంచి టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ గుంటూరు నగర అభివృద్ధి విషయంలో టీడీపీ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. వైసీపీ నాయకులు కుమార్, ప్రభు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. అదేవిధంగా వైసీపీ నాయకుడు ముద్దాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల నుంచి దాదాపు 30 మంది టీడీపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 39వ డివిజన్, గుజ్జనగుండ్ల ప్రాంతం నుంచి 10 మంది వైసీపీలో చేరారు.

జీవీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు. ఎస్సీలకు చెందిన 27 పథకాలను రద్దు చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నికల్లో ఓడించాలని దళితులపై దాడులు జరుగుతున్న వారికి అండగా నిలబడకుండా నేరస్తులకు కొమ్ము కాస్తూ దళితుల జీవితాలతో చెలగాట మాడుతున్న వైఎస్ జగన్ ఓడించి ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తేనే దళితులకు రక్షణగా ఉంటుందని ఉద్యోగం ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు తెలుగుదేశం కూటమి గెలుపు పై మాదిగలతో పాటు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు గ్రామాల మండల స్థాయిలో ప్రచారం చేయాలని కోరారు. ఈనెల 13వ తారీఖున జరుగుతున్నటువంటి ఎన్నికల్లో వినుకొండ తెలుగుదేశం బిజెపి జనసేన బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి జీవీ ఆంజనేయులు గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం కూటమికి మాదిగల మద్దతు ఉంటుందని తెలియజేశారు. చంద్రబాబు గెలుపే మాదిగల గెలుపుగా భావించి గెలుపే లక్ష్యంగా మాదిగలు అన్ని వర్గాల ప్రజలు పని చేయాలి అని ఈ సందర్భంగా కోరారు. ఇంకా ఈ సమావేశంలో వేజండ్ల సుబ్బారావు, నవ్య మాదిగ చర్మకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం నాగేశ్వరరావు, బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

జంగాలను పార్లమెంట్‌కు, జొన్నను అసెంబ్లీకి పంపించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే, పేదలకు న్యాయం జరగాలంటే కమ్యూనిస్టులను చట్టసభలకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొన్నారు. మండలంలోని చినకాకానిలో గురువారం మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి జొన్న శివశంకర్ రోడ్ షో నిర్వహించారు. గ్రామంలో ప్రధాన రహదారుల్లో ర్యాలీగా ప్రచారం చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. చిన్నకాకాని గ్రామంలో జొన్నకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, ఎమ్మెల్యే అభ్యర్థి జొన్న శివశంకర్‌లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి ప్రజలతో ఉండి నిత్యం పోరాటం చేసే ఎర్రజెండా పార్టీలను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్ట్ పార్టీలను గెలిపించుకొని చట్టసభలకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చిన్నకాకాని గ్రామ పురవీధుల్లో ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తూ కమ్యూనిస్టు చేసిన ఉద్యమాలను ప్రజలకు వివరించారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌కి కంకి కొడవలి గుర్తుకు, సీపీఎం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, మహంకాళి సుబ్బారావు, కటారి జేసుదాస్, పొదిలి మరియదాసు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, కాకుమాను నాగేశ్వరరావు, గండికోట బాబు, వరప్రసాద్, వట్రం పూర్ణ, కాజా శివ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమితోనే ప్రజాస్వామ్యానికి రక్షణ

విశాలాంధ్ర-తెనాలి : ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమవుతుందని సీపీఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు చెప్పారు. గురువారం తెనాలి పట్టణంలో ప్రజా ప్రదర్శన నిర్వహించారు. ప్రజా ప్రదర్శన సీపీఐ కార్యాలయం నుండి గాంధీచౌక్, మెయిన్ రోడ్డు, బోస్‌రోడ్డు, నెహ్రూ రోడ్డుల మీదుగా వివిధ వీధుల్లో కొనసాగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండియా కూటమి బలపరచిన గుంటూరు పార్లమెంటు సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌ను కంకి-కొడవలి గుర్తుపైన, అసెంబ్లీ సీపీఐ (యం.యల్) లిబరేషన్ అభ్యర్థి కామ్రేడ్ గోపాల్‌ను మూడు నక్షత్రాల గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్‌డిఎ అధికారంలోకి వస్తే కులమత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య అగాధం సృష్టిస్తుందన్నారు. లౌకిక ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఎన్‌డి ఎకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని చెప్పారు. ఇండియా కూటమికి ఓటు వేయడం అంటే ప్రజాస్వామ్య పున:రుద్ధరణ కోరుకోవడమేనన్నారు. సీపీఐ తెనాలి పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, కొల్లిపర సీపీఐ కార్యదర్శి బాలస్వామి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేశ్‌లు మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసపూరిత హామీలతో ప్రక్కదారి పట్టిస్తున్నారన్నారు. వారి ప్రచారం నమ్మసఖ్యం కానిదిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అందరూ సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని పల్నాడు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ హెచ్చరించారు. గురువారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నర్సరావుపేట రూరల్, రొంపిచర్ల పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు తమ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు, గొడవలు జరగడానికి ఆస్కారం ఉన్న గ్రామాలలోని ఇరు వర్గాల వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎవరూ కూడా ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ రాదని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో సమస్యలు సృష్టిస్తారని అనుమానం కలిగిన వ్యక్తులను బైండ్ ఓవర్ చేయడం జరిగినదిని, ఎవరైనా ఏవైనా గొడవలు, అల్లర్లు కొట్లాటల్లో పాల్గొన్నట్లయితే వారిని నేరుగా జైలుకు పంపుతామని, జరిమానా కూడా విధించడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట రూరల్ సీఐ మల్లికార్జున రావు, రూరల్ ఎస్సై రోశయ్య, ంపిచర్ల ఎస్సై పాల్ రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ పాలనలోనే కాపుల అభివృద్ధి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: కాపుల అభివృద్ధి కొరకు పాటుపడిన పార్టీ వైసీపీ పార్టీ మాత్రమేనని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన సహాయానికి రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక జమిందార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కాపు, బలిజ, తెలగ కులాల వారి ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మంత్రివర్గంలో ఐదుగురు కాపు నేతలకు మంత్రి పదవులు ఇచ్చిన ఏకైక నేత జగన్ అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

దళిత విద్యావంతులను అందించిన తాడికొండ

విశాలాంధ్ర-తాడికొండ : ఒకప్పుడు గుంటూరు జిల్లాలో ఏకైక ఎస్సీ నియోజవర్గం తాడికొండ. రాజకీయ పార్టీలు ఎస్సీలలో ఉన్న దళిత విద్యావంతులను ఎన్నికల బరిలో దించారు. కొందరు ఎమ్మెల్యేలకు సైతం ఆయా రాజకీయ పార్టీలలో మంత్రి పదవులు దక్కాయి. టీడీపీ నుంచి గెలుపొందిన జేఆర్ పుష్పరాజ్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన డొక్కా మాణిక్య వరప్రసాద్‌కు మంత్రి పదవులు వరించాయి. మిగిలిన వారు ఎమ్మెల్యే అభ్యర్థులుగా కొనసాగారు. 1952 నుంచి గుంటూరు అసెంబ్లీ సెగ్మెంట్ కింద ఉన్న తాడికొండ ఉంది. 1978 నుంచి జిల్లాలో ఏకైక ఎస్సీ నియోజకవర్గంగా తాడికొండ ఏర్పడింది. 1978లో టి.అమృతరావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. 1982లో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అప్పుడు జేఆర్ పుష్పరాజుకు ఎమ్మెల్యే సీటు దక్కింది. 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జేఆర్ పుష్పరాజ్ ఎమ్మెల్యేగా గెలుపొంది యువజన క్రీడల శాఖ మంత్రిగా పనిచేశారు. 1989లో టి.వెంకయ్య కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో సీపీఐ నుంచి జీవీఎంఈఎల్ఎన్ ప్రసాద్ విజయం సాధించారు. 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జేఆర్ పుష్పరాజ్ తిరిగి గెలుపొందారు. 2021లో జరిగిన మంత్రివర్గ విస్తరణలో పుష్పరాజుకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పదవి దక్కింది. 2004 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి డొక్కా మాణిక్య వరప్రసాద్ విజయం సాధించారు. 2009లో సైతం డొక్కా మాణిక్య వరప్రసాద్ విజయం సాధించి విద్యాశాఖ, గ్రామీణ, ఉపాధి మంత్రిగా పనిచేశారు. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ విజయం సాధించారు. నియోజక వర్గం లో మొత్తం 2,07,615 మం ది ఓటర్లు ఉండగా వీరిలో పురుష ఓటర్లు 1,00,093 కాగా మహిళా ఓటర్లు 1,07,521 మంది ఉన్నారు. అత్యధిక ఓటర్లు కమ్మ, మాల, మాదిగ, ముస్లిం ఓటర్లు ఉన్నారు. అదృష్టం ఏ పార్టీ అభ్యర్థిని వరించనుందో వేచిచూద్దాం.

CHANGE OF NAME

I, **TUTIKA ARUNA DEVI** (Old Name), W/o. **TUTIKE SRINIVASA RAO**, Resident of Flat No.102, Sarojani Heights, 1/17 Brodipet, Guntur - 522002, Guntur District, Andhra Pradesh. I have changed my name as **TUTIKE ARUNADEVI** (New Name) W/o. **TUTIKE SRINIVASA RAO**. Hereafter my name is known as **TUTIKE ARUNADEVI** (New Name) W/o. **TUTIKE SRINIVASA RAO.**

ఎస్‌కెఎఫ్ దేశవ్యాప్తంగా వాణిజ్య వాహనాల

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : ప్రత్యేకంగా వాణిజ్య వాహనాల మెకానిక్ల కోసం రూపొందించబడిన "ఇన్నాల్ కాన్ఫిడెన్స్, ఇన్నాల్ ఎస్ కె ఎఫ్ అనే సమగ్రమైన దేశవ్యాప్త ట్రక్ యాక్టివేషన్ ప్రచారాన్ని ప్రారంభించినట్లుగా సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న విజయవాడలోని మెకానిక్ సమాజంతో ట్రక్ నిమగ్నమై ఉంటుందన్నారు. తరువాత ఈ నెల 14న గుంటూరులో, మే 15న ఒంగోలులో, 16న నెల్లూరులోని మెకానిక్లతో ట్రక్ నిమగ్నమై ఉంటుందనీ తెలిపారు. ఎస్ కె ఎఫ్ కమర్షియల్ వెహికల్ (సీవి) ఉత్పత్తుల గురించి అవగాహన కల్పించడం, ఆటోమోటివ్ రంగంలో సుస్థిరతకు మద్దతు ఇవ్వడం ద్వారా మెకానిక్ల జీవితాలను క్రమబద్ధీకరించడంలో కీలక పాత్రను ప్రదర్శించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా, మేము మెకానిక్లకి సాధికారత అందించడమే కాకుండా స్థిరమైన, న్యాయమైన మరియు స్థితిస్థాపక సమాజం వైపు మా సామూహిక ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నామన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ట్రక్ లోపల, ఎస్ కె ఎఫ్ మెకానిక్లకు సేవల కోసం సమర్పణలను ప్రదర్శిస్తుందన్నారు. ఎస్‌కెఎఫ్ మెకానిక్ భాగస్వామ్య కార్యక్రమంపై వారికి అవగాహన కల్పిస్తుందనీ వివారించారు.

జగనన్నతోనే నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతి

పశ్చిమ వైసీపీ అభ్యర్థి ఆసీఫ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభ్యున్నతి, రాజకీయ భవిష్యత్తు సీఎం జగనన్నతోనే సాధ్యమని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్.ఆసీఫ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో వైసీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పైడాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆసీఫ్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టీటీడీతో పాటు రాష్ట్రంలోని 1150 దేవాలయాల్లో పాలక మండలి సభ్యులుగా నాయీ బ్రాహ్మణులకు అవకాశం కల్పించిన మహోన్నత వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. కుల వృత్తి పై అధారపడిన వారికి జగనన్న చేదోడు పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేయడంతో పాటు ప్రతి సెలూన్ షాపు నిర్వహణకు 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే తమ పిల్లల భవిష్యత్తు బంగారుమయమవుతోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం రావాలి ఆసీఫ్ అన్న, కావాలి జగనన్న బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మాల్కపురం కనకరారావు, నగర ప్రధాన కార్యదర్శి దాక్షారపు రాము, అమలాపురం రామలక్ష్మి, 55వ డివిజన్ నాయకులు యలమంచిలి రాజశేఖర్, టీ.చంద్రశేఖర్ తదితర పాల్గొన్నారు.

మాదిగల ద్రోహి మందకృష్ణ మాదిగ

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : వీరుడు సూర్యుడు మాదిగల మెస్సయ్య అనుకున్న మందకృష్ణ మాదిగల ద్రోహి అని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు ఏడిద చంటిబాబు అరోపించారు. గురువారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దండారా ఉద్యమం ప్రారంభమై 30 సంవత్సరాలు అవుతున్న మందకృష్ణ మాదిగ కోట్ల సంపాదన తప్ప మాదిగలకు ఏ మేలు జరగలేదన్నారు. చంద్రబాబు మాదిగల పెద్దకొడుకుని డప్పు కొట్టి చెప్పించుకున్నాడు కానీ మాదిగలకు ఎమ్మెల్యే,ఎంపీ సీట్లు ఏమాత్రం ఇవ్వలేదని విమర్శించారు.గత ఏడాది మోడీతో ఒప్పందం పెట్టుకుని మాదిగల ఉద్యమాన్ని మందకృష్ణ బిజెపికి తాకట్టు పెట్టాడని ఆరోపించారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 22 ఎమ్మెల్యేలు మూడు ఎంపీ సీట్లు ఇస్తానంటే నాకు ప్యాకేజీ కావాలి తప్ప సీట్లు వద్దని ప్యాకేజీ తీసుకున్న దుర్మార్గుడు అని దుయ్యాబట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మాదిగలకు రెండు ఎమ్మెల్యేలు ఒక ఎంపీ సీటు సాధించకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని చెప్పిన ఆయన ఒక్క సీటు కూడా సాధించలేకపోయాడని విమర్శించారు.బిజెపి పార్టీ క్రైస్తవులను, క్రైస్తవ ప్రార్థన మందిరాలను కూల కొడుతుంటే ఎందుకు నోరు విప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. మాదిగ యువతీ యువకులు విద్యావంతులు పారిశ్రామికవేత్తలు అందరూ ఆలోచించి ఎవరికి ఓటు వేస్తే మాదిగలకు న్యాయం జరుగుతుందో ఆలోచించి విజ్ఞతతో నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దొండపాటి కగావ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు,చంద్రశేఖర్ ,రత్నం, సి.హెచ్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన నుండి వైసిపిలోకి చేరికలు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక ఏలూరురోడ్డులోని వైసిపి ఎన్నికల కార్యాలయంలో గురువారం స్థానిక ఐదో వార్డుకు చెందిన టిడిపి, జనసేన యువత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొడాలి నాగేశ్వరరావు (చిన్ని), పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను యువతకు పార్టీ కండువాలు కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కొడాలి నాని చేస్తున్న కృషి, పేద వర్గాల సంక్షేమానికి సీఎం జగన్ చేస్తున్న మంచి పనులు నచ్చి తమ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తేనే రాష్ట్రంలో అక్క చెల్లెమ్మల రాజ్యం కొనసాగుతుందని, వివక్ష లేకుండా పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రతి ఒక్కరు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, నాయకులు ఆంజనేయ ప్రసాద్, ఘంట కుమార్, వెంపల గోపాల్, లక్షపతుల శివశేఖర్, శొంఠి రాంబాబు, నాగరాజు, లీలాకుమార్, సతీష్, సురేష్, మహేష్, శ్యామ్, శ్రీను, భార్గవ్ పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులో ప్రచార ర్యాలీకి పెనుగంచిప్రోలులో జన నీరాజనాలు.. నియోజకవర్గ ప్రజలు తనకు మరొకసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి అండగా నిలవాలని జగ్గయ్యపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు గ్రామంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని ప్రజలకు తెలియపరుస్తూ, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా కేశినేని నాని.ని ఎమ్మెల్యేగా తనని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. నియోజకవర్గంలో ప్రతి పల్లెను మరింతగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని అన్నారు. పెనుగంచిప్రోలు గ్రామంలో తాను చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య తన హయాంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని తరిమికొట్టి ప్రజలందరూ వైసీపీ ఆదరించాలని ఎమ్మెల్యేగా తనను ఎంపీగా కేసినేని నాని.ని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పలువురికి ఉపాధి కల్పిస్తున్న ఎన్నికల ప్రచారాలు

విశాలాంధ్ర-కూచిపూడి : సార్వత్రిక ఎన్నికల కోసం నిర్వహిస్తున్న ప్రచార సభలు పలువురిని ఆదుకుంటున్నాయి. ఈ ప్రచారాల నిర్వహణ కోసం గ్రామాలలో పలువురు మహిళలు, వృద్ధులు జెండాలు, కరపత్రాలు పట్టుకుని ఇంటింటికి తిరగడానికి ఆయాపార్టీల నాయకులు రోజువారి కూలికి మాట్లాడుకుని తీసుకెళ్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడటంతో ప్రతి గ్రామంలో రోజుకి ఇంచుమించుగా వంద నుంచి 150 మందికి పైగా దీనివల్ల ఉపాధి కలుగుతోంది. ఉదయం తెలుగుదేశం పార్టీ ప్రచారంలో పాల్గొన్న పలువురు సాయంత్రం పరిపాటిగా మారింది. గతంలో సుమారు దశాబ్ద కాలం క్రితం ఎన్నికలకు గ్రామ పెద్దల అనుచరులు స్వచ్ఛందంగా వెళ్లేవారు. రాను రాను అనేక కారణాలవల్ల రాలేకపోవటంతో కూలీలకు డిమాండ్ పెరిగింది. వీరికి ఆయా సమయానుకూలాన్ని బట్టి నాయకులు డబ్బులు ఇస్తున్నారు. ఎన్నికల పుణ్యమాని పనులు లేని సమయంలో కూలీలకు ముఖ్యంగా ఏ పని చేసుకోలేని వృద్ధులకు ప్రచార పర్యటనలు కల్పతరువుగా మారింది.

జగన్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలి

విశాలాంధ్ర - కూచిపూడి : ఎన్నికల ప్రచార సమయం కేవలం 48 గంటలు మాత్రమే ఉండటంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. పామర్రు నియోజకవర్గం శాసనసభ్యులు, వైయస్సార్ సిపి అభ్యర్థి కైలే అనిల్ కుమార్ గురువారం ఉదయం వర్షపు జల్లులను సైతం లెక్కచేయకుండా అయ్యంకిలో తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులు ఇచ్చి పూలదండలు శాలువాలతో కట్టి సన్మానించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన జనాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ సకలజనుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇచ్చామని రాజకీయ కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చేసి అందరికీ అండగా నిలిచామని ఈ దశలో ప్రజలు అసెంబ్లీ స్థానానికి తనకు, మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి నిస్వార్థ ప్రజా సేవకులు క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అయ్యంకిలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, అయ్యంకి గ్రామ సర్పంచ్ నాగనబోయిన సునీల్ కుమార్, అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం పెడసనగల్లు, భట్ల పెనుమర్రు, బార్లపూడి, కోసూరు, పాలంగిపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారాల సభలు జరిగాయి. ఈ సందర్భంగా యోగులు మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించారు.

అలాగే ఆయా గ్రామాలలోని అంబేద్కర్, జగజీవన్ రామ్, మహాత్మా గాంధీ, పింగళి వెంకయ్య లాంటి జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సమస్యల పరిష్కారానికి నిజమైన లీడర్ నాని

విశాలాంధ్ర - గుడివాడ : నందివాడ మండలంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)తో కలసి సినీ యాంకర్ శ్యామల గురువారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
మండలంలోని పుట్టగుంట గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి నాని, యాంకర్ శ్యామల గడపగడప ప్రచారం చేశారు. సీఎం జగన్‌కు మద్దతుగా ఎమ్మెల్యే కొడాలి నానిను గెలిపించాలంటూ ఓటర్లకు శ్యామల విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యాంకర్ శ్యామల విలేకర్లతో మాట్లాడుతూ కొడాలి నాని అన్న ఎన్నికల ప్రచారం చూస్తుంటే తనలో ఎంతో ఉత్సాహం నింపిందని, ప్రతి ఇంట్లో ఆయనను కుటుంబ సభ్యుడిగా ఆదరిస్తున్నారన్నారు.

గుడివాడలో అసలు ఎన్నికల ప్రచారం చేయాల్సిన అవసరం లేదు. నూరు శాతం గెలిచేది నానినే, గుడివాడ గడ్డ అంటే కొడాలి నాని అడ్డా అని ఎందుకంటారో నేడు నేను ప్రత్యక్షంగా చూశానన్నారు. నాని అన్న ప్రజలతో మమేకమవుతున్న తీరు చూస్తుంటే, ఆయన ఎంత గొప్పవాడొ అర్థమవుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిజమైన లీడర్‌లా కొడాలి నాని కష్టపడుతున్నారన్నారు. నమ్ముకున్న ప్రజలకు మంచి చేయడం కోసం, సీఎం జగనన్న ఎంతవరకైనా వెళ్తారన్నారు. మే 13వ తేదీన ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు తమ రెండు ఓట్లు వేసి, మనకోసం నిలబడే నిజమైన లీడర్లను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో జడ్పిటిసి కందుల దుర్గాకుమారి, ఎంపీపీ పెయ్యల ఆదామ్, వైస్ ఎంపిపి పూడి సుధాకర్, నాయకులు కందుల నాగరాజు, సర్పంచ్ తెన్నేటి భాస్కర్‌రెడ్డి, తోట నాగరాజు, కర్యకర్తలు, పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థులు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక 1,36,35,34,33,32,31,25,21,24 వార్డుల్లో ప్రజలకు అభివాదాలు చేస్తూ, టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము, ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరిలు రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించే బాధ్యత నాదిన్నారు. గుడివాడలో కొడాలి నాని వ్యవస్థలను చంపేశాడు అయిదేళ్ల వైకాపా పాలనలో ఆర్థిక పరమైన న్యాయం కేవలం ఆ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులకే జరిగిందన్నారు. గుడివాడలో రాజకీయ రౌడీల తాట తీస్తామని, గంజాయి లేకుండా చేసి, భూ కబ్జాలపై విచారణ చేయించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. కూటమిలోని మూడు పార్టీలు పేదవారికి న్యాయం చేయాలనే సంకల్పంతోనే పనిచేస్తునయన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కూచిపూడిలో ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రచారం

విశాలాంధ్ర - కూచిపూడి : గత రెండు రోజులుగా వాతావరణం చల్లబడటంతో గ్రామాలలో రాజకీయ వేడి పుంజుకొంది. అటు వైయస్ఆర్సీపీ, ఇటు ఎన్ డి ఏ కూటమి, మరొకవైపు ఇండియా కూటమి అభ్యర్థుల విజయం కోసం గ్రామస్థాయిలో ఇంటింటి ప్రచారం కొనసాగుతోంది. దీనిలో భాగంగానే కూచిపూడి గ్రామంలో అధికార పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారాలే కొనసాగి స్తున్నారు. గ్రామ సర్పంచ్ భర్త, ఆ పార్టీ నాయకుడు కొండవీటి అమర బాలేశ్వరరావు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇంటింటి ప్రచారంలో ఎంపీటీసీ భర్త, కూచిపూడి సొసైటీ డైరెక్టర్ వెలగం శ్రీనివాసరావు సొసైటీ మాజీ అధ్యక్షుడు చెరుకు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కైలరామారావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు లంకపల్లి సుబ్రహ్మణ్యం, కొల్లూరు శ్రీనివాసరావు, శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో ప్రచారం కూచిపూడిలో 7,8,9,10, 11, 12 వార్డులలో కొనసాగించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ప్రస్తావిస్తూ రెండవసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా చేయటానికి, పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యేగా కైలా అనిల్ కుమార్, బందరు పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావులను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్యవైశ్యులకు తాము అండగా ఉన్నాం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - కంచికచర్ల : ఐదేళ్లుగా నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు తాము పూర్తిగా అండగా ఉన్నామని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ తెలిపారు.కంచికచర్ల ఆర్యవైశ్య ప్రముఖులతో ఎమ్మెల్సీ డాక్టర్ మొండి తోక అరుణ్ కుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వ్యాపారస్తుల మీద గత ఐదు ఏళ్ళ పాలనలో ఈగ కూడా వాలకుండా పూర్తిగా అండగా ఉన్నామని, నియోజకవర్గంలోని వ్యాపారస్తులు, ఆర్యవైశ్యులు ఏ పని మీద వచ్చినా తమ వంతుగా పనులు పూర్తి చేసి పెట్టామని తెలిపారు.గత పాలకులకు,తమకు గల వ్యత్యాసాన్ని గమనించాలని,తమ నడవడిక, పని తీరు నచ్చితేనే పార్టీలకు, రాజకీయాల కు అతీతంగా మరోసారి ఎమ్మెల్యేగా డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని గెలిపించాలని అభ్యర్థించారు. ఆర్యవైశ్యులకు రానున్న రోజుల్లో మరింత మంచి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.గత పాలకుల మాదిరిగా చందాలు వసూలు చేయటం, టాక్స్ ల పేరుతో భయభ్రాంతులకు గురి చేయటం, షట్టర్లు మూయించడం చేయించలేదన్నారు. మంచికి ఎప్పుడూ తోడుగా ఉంటామని, మంచి చేసే వారికి గెలిపిస్తామని, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లు ఒకరికి సహాయం చేశారే తప్ప ఏ ఒక్కరికి హాని చేయలేదని, సొంత డబ్బులు ఖర్చు పెట్టారే తప్ప చందాలు వసూలు చేయలేదని, మరొకసారి మంచివాళ్లను గెలిపించాలని ఆర్యవైశ్య ప్రముఖులు శ్రావణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు పలు సమస్య లను ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. కంచికచర్ల లో ఆర్యవైశ్యుల కర్మల భవన ఏర్పాటుకు,అర్హులైన వారికి అవసర మైన సంక్షేమ పథకాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో దొడ్డా జయనరసింహారావు, దివ్వెల ప్రసాద్, కపలవాయి బ్రహ్మానంద రావు, కపలవాయి నాగేశ్వర రావు, జల్లా హనుమంత్ కుమార్, కందిమల్ల భవాని, ఊటుకూరు వెంకట రత్నకుమార్, ఆర్య వైశ్య సంఘము, వాసవియువ సేన సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బిఎఎస్ఎఫ్ నుంచి ఎఫికాన్ కీటకనాశిని

విశాలాంధ్ర-గుంటూరు: గుచ్చి తిను, రసం పీల్చు పురుగులు భారతదేశంలోని వ్యవసాయ పంటలకు గణనీయంగా ముప్పు కలిగిస్తున్నాయి. పంట ఉత్పాదకతకు, దిగుబడికి ఇవి కలిగించే నష్టం 35 నుంచి 40 శాతం ఉంటోంది. బిఎఎస్ఎఫ్ కొత్త కీటకనాశిని ఎఫికాన్‌తో భారతీయ రైతులు ఈ ఇప్పుడు ఈ సవాలును అధిగమించవచ్చు. బిఎఎస్ఎఫ్ కొత్త క్రియాశీల పదార్థం ఆక్సాలియాన్‌తో ప్రత్యేక ఫార్ములేషన్‌లో ఎఫికాన్ శక్తివంతమైంది. తన యొక్క ప్రత్యేక కార్యాచరణ పద్ధతితో, పూర్తిగా కొత్త శ్రేణి కీటకనాశినిలను (గ్రూప్ 36-పైరిడాజైన్) సూచిస్తున్న కొత్త ఐఆర్ఎసి గ్రూప్ 36 కింద ప్రవేశపెట్టిన మార్కెట్‌లోని మొట్టమొదటి కాంపౌండ్‌లలో ఎఫికాన్ కీటకనాశిని ఒకటి. మార్కెట్‌లో ఇప్పుడున్న ప్రోడక్ట్‌లతో దీనికి తెలిసిన క్రాస్-రెసిస్టెన్స్ లేదు కాబట్టి, దీనిని సర్వోత్తమ కీటకనాశిని నిరోధకత నిర్వహణ పనిముట్టుగా చేస్తోంది.

పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే

విశాలాంధ్ర - పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి గుమ్మడి సుబ్బారావు గృహ ఆవరణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయమును ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్ కుమార్ బుధవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని వేలాది మందితో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింత ఉధృతంగా అర్హత ఉన్న ప్రజలకు అందించడానికి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి, రాబోయే ఎన్నికలలో మరొక అవకాశం ఇవ్వాలని మండల ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పది కుటుంబాల వారు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర- కంచికచర్ల: వైసీపీకి చెందిన పది కుటుంబాల వారు గురువారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువా కప్పి కోగంటి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోగంటి మాట్లాడుతూ ఈ ఎన్నికలలో టిడిపి పార్టీ విజయం కోసం పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా రత్నం, గుర్రం రామకృష్ణ, నన్నపనేని సీతారామరాజు, నన్నపనేని బాబు, తాడపనేని లక్ష్మణ్ రావు,వేమ వెంకటరావు, రాయల సాంబశివరావు, బాణావత్ సైదులు, బాణావత్ సుధాకర్, గోవిందు, అయ్యప్ప స్వామి, కుమారస్వామి, వెంకటేశ్వరరావు, నాగరాజు, మోహన్, నాగమల్లి, మూడు గోపి, లకావత్ నాగరాజు, ఓర్సు రాజేష్, జనసేన టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - పమిడిముక్కల : రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పదేళ్లలో పనిచేసిన ప్రభుత్వాలు ప్రత్యేక హెూదా గురించి నోరుఎత్తలేని వారు ఈ రోజు ఎంతో అభివృద్ధి చేశామని అనడం హాస్యాస్పదంగా ఉందని పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డి.వై.దాస్ అన్నారు. గురువారం వీరంకిలాకు, పైడికొండల పాలెం తదితర గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో జరిగిన అభివృద్ధి తర్వాత పదేళ్ళలో జరిగిన అభివృద్ధి శూన్యమని, తెదేపా జనసేన పార్టీలు బిజెపిని అంటకాగుతున్నారని విమర్శించారు. కేంద్రలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాష్ట్రానికి పదేళ్ళ ప్రత్యేక హోదా కోసం కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ మ్యానుపెస్టో దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని తెలిపారు. పామర్రు నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.